

కొత్తూరు : స్వచ్ఛతా హీ సేవా మిషన్‌లో పాల్గొన్న చైర్‌పర్సన్ లావణ్య, విద్యార్థులు



పెద్దఅంబర్‌పేట : పరిసరాలను శుభ్రం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న తదితరులు

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి




శంకర్‌పల్లి : స్వచ్ఛత ర్యాలీ నిర్వహిస్తున్న చైర్‌పర్సన్ విజయలక్ష్మీ ప్రవీణ్‌కుమార్ తదితరులు

- స్వచ్ఛతా హీ సేవలో ప్రజాప్రతినిధుల పిలుపు
- కలుపు మొక్కలు, చెత్తాచెదారం తొలగింపు
- పాల్గొన్న అధికారులు, నాయకులు

పెద్దఅంబర్‌పేట, అక్టోబర్ 1: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలోని 24 వార్డుల్లో ఆదివారం ఏక్ తారీక్.. ఏక్ గంట శ్రమదాన్ కార్యక్రమం నిర్వహించారు. ఆయా వార్డుల్లోని బస్టాండ్, అంగన్‌వాడీ పరిసర ప్రాంతాల్లోని చెత్తాచెదారాలను తొలగించారు. వార్డు ప్రజలు, ప్రముఖులను భాగస్వాములను చేస్తూ క్లీనింగ్ డ్రైవ్ నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో చైర్‌పర్సన్ స్వప్న, వైస్ చైర్‌పర్సన్ సంపూర్ణారెడ్డి, కమిషనర్ రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

భారత ప్రభుత్వం జలశక్తి మంత్రిత్వశాఖ ప్రాంతీయ కార్యాలయం కేంద్రీయ భూగర్భ జలబోర్డు ఆధ్వర్యంలో



మన్నెగూడ ఆర్డీవో కార్యాలయం వద్ద కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, ఆర్డీవో రఘునందన్ గౌడ్

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. అంతా కదిలి పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో రీజినల్ డైరెక్టర్ జీ కృష్ణమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ డీ ఓబులేశు, ఇతర అధికారులు ఎం సుధీర్‌కుమార్, పీ యాదయ్య, రేశ్మా పిల్లాయి, బీజే మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

**పచ్చదనం, పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత**

నందిగామ : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో శ్రమదానం చేశారు. చెత్త, మట్టికుప్పలను తొలగించారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకట్‌రెడ్డి, ఎంపీడీవో బాల్‌రెడ్డి, వార్డు సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్, పీఏసీఎస్ డైరెక్టర్ రాంబాబు, నాయకులు బాల్‌రెడ్డి, జంగయ్య, సురేశ్, నరేశ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

**తుర్కయాంజాల్** :స్వచ్ఛతలో ప్రజలంతా భాగస్వాములు కావాలని, తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, ఇబ్రహీంపట్నం ఆర్డీవో రఘునందన్ గౌడ్ అన్నారు. ఆదివారంస్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధి మన్నెగూడలోని ఇబ్రహీంపట్నం ఆర్డీవో కార్యాలయం పరిసర ప్రాంతాల్లో స్థానిక కౌన్సిలర్ మర్రి మాధవితో కలిసి శ్రమదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీఐలు బలరాం, గోవర్ధన్‌రెడ్డి, రవాణా శాఖ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**కాలనీలు పరిశుభ్రం**

స్వచ్ఛత కార్యక్రమంలో కాలనీలు పరిశుభ్రంగా తయారు అవుతాయని మున్సిపల్ కౌన్సిలర్ కోశికె అయిలయ్య అన్నారు. మున్సిపాలిటీ పరిధి కమ్మగూడ ప్రగతినగర్ కాలనీ, నవభారత్ కాలనీ వాసులతో కలిసి కౌన్సిలర్ శ్రమదానం చేశారు. కార్యక్రమంలో స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

**పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యత**

షాద్‌నగర్‌టౌన్ : పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యతని షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలో పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ వెంకన్న, కార్మికులతో కలిసి కలుపు మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వచ్ఛతను పాటిస్తూ పట్టణాన్ని శుభ్రంగా ఉంచుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకుడు శేఖర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**మురుగు కాలువ పనులు ప్రారంభం**

షాద్‌నగర్ మున్సిపాలిటీలోని 20వ వార్డులో నూతన అంతర్గత మురుగుకాలువ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ కౌన్సిలర్ కొందూటి మహేశ్వరితో కలిసి ప్రారంభించారు. పట్టణాభివృద్ధిలో భాగంగా వార్డుల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ పిన్నమోని గోపాల్, నాయకులు, కాలనీవాసులు మహవీర్‌లావోటి, శ్రీనివాస్, రషీద్, ఇస్మాయిల్, వహీద్, కుమార్, బస్వరాజ్, సత్యం, బాబా, బుగ్గమ్మ, సత్యలక్ష్మి పాల్గొన్నారు.

**పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి..**

శంకర్‌పల్లి : అంటు వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మీ ప్రవీణ్‌కుమార్ అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ ప్రధాన చౌరస్తా నుంచి విద్యార్థులతో కలిసి స్వచ్ఛతా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో చెత్తను తొలగించారు. ఇంటి పరిసరాల్లో తడిచెత్త, పొడి చెత్తను వేరు చేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, కమిషనర్ జ్ఞానేశ్వర్, కౌన్సిలర్ శ్వేత, సంధ్యారాణి, కో ఆప్షన్ సభ్యుడు మహమూద్, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

**కడ్తాల్** : పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఉదయం మండల కేంద్రంలో వార్డు సభ్యులు శ్రమదానం కార్యక్రమాన్ని చేపట్టారు. గాంధీనగర్ కాలనీలో గల వీధులను శుభ్రపరిచారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లాయక్‌అలీ, వార్డు సభ్యులు భిక్షపతి, మల్లయ్య, గణేశ్ గౌడ్, నాయకులు రామచంద్రయ్య, మహేశ్, నాగార్జున్, పంచాయతీ కార్యదర్శి రాఘువేందర్ పాల్గొన్నారు.

**కొత్తూరు** : చెత్త రహిత మున్సిపాలిటీగా తీర్చుదిద్దుదాం అని కొత్తూరు మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీలో జిమ్స్ మెడికల్ కళాశాల ఆధ్వ



నందిగామ : కలుపు మొక్కలను తొలగిస్తున్న సర్పంచ్, ఎంపీడీవో

ర్యంలో స్వచ్ఛతా హీ సేవా మిషన్ కార్యక్రమం నిర్వహించారు. 52 మంది ఎన్ఎస్ఎస్ వలంటీర్లు మున్సిపాలిటీలో పర్యటించి వీధులను శుభ్రపరిచారు. ఉదయం 10 గంటల నుంచి ఒక గంటపాటు చెత్త రహిత భారతదేశం ప్రచారం, తడి, పొడి చెత్త వేరుచేయడం, వ్యర్థాలను పారవేయడంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వీరేందర్, వైస్ చైర్మన్ డోలి రవీందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దేవేందర్‌యాదవ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌సీ ధోలే, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. విరాజ్‌కుమార్, కమ్యూనిటీ మెడిసిన్ విభాగం హెచ్‌వోడీ డా. పూనమ్, సుతార్ పాల్గొన్నారు.

# రెడ్డిపల్లి బీఆర్ఎస్ గ్రామ కమిటీ ఏర్పాటు

మొయినాబాద్, అక్టోబర్ 01:మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. అదివారం ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షుడు మోర శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు గునుగుర్తి జయవంత్ ఆధ్వర్యంలో కమిటీని వేశారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కావలి ప్రవీణ్, ఉపాధ్యక్షులు బసగల్ల పరంధామ, వడ్డె ఆంజనేయులు, ఎర్ర చిన్న వెంకటమ్మ, గడ్డం అశోక్, గడ్డం అశోక్, గడ్డం ప్రకాశ్, ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి కుండె శేఖర్, యువజన విభాగం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కావలి వివేక్, క్రీడా అధ్యక్షుడిగా బసగల్ల ఉదయ్, బీసీ సెల్ అధ్యక్షుడు మంగళి రఘు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మెలగరి మల్లేశ్, సంస్కృత విభాగం అధ్యక్షుడిగా చదువుల వీరేశ్, సాంస్కృతిక విభాగం కార్యదర్శి కుండె శ్రీనివాస్, మీడియా సెల్ అధ్యక్షుడిగా గోవిందుగారి రవీందర్‌రెడ్డి, ముఖ్య సలహాదారుడిగా శేరి శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాగిరెడ్డిగూడ ఎంపీటీసీ అర్జున్, బీఆర్ఎస్ నాయకులు రాంరెడ్డి, ఎస్ రాంచంద్రయ్య, ఆర్ యాదగిరి, ఎం కామన్‌రెడ్డి, శంకరయ్య, ధర్మారెడ్డి, సుజ్జయ్య, రవి, చెన్నయ్య, జైహింద్‌రెడ్డి, కిష్టయ్య పాల్గొన్నారు.



# వైద్య విద్య అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్దపీట

- మంత్రి డాక్టర్ మహేందర్‌రెడ్డి



విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి

షాబాద్, అక్టోబర్ 1: రాష్ట్రంలో వైద్య విద్య అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం చేవెళ్లలోని పీఎంఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం జ్యోతి ప్రజల్వన చేసి ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైద్య విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభను చాటి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. వైద్య విద్యార్థులు తెలంగాణ కీర్తిని ప్రపంచానికి చాటాలని సూచించారు. విదేశీ బాట పట్టకుండా గ్రామీణ పేదలకు, బాధితులకు వైద్యం చేయాలన్నారు. వైద్య విద్య కోసం కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు వెళ్లడం నాటి పరిస్థితులైతే, నేడు ప్రతి జిల్లాకు ప్రభుత్వమే ఒక మెడికల్ కాలేజీని అందించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రతినిధులు సంతోష్ రెడ్డి, వరదారెడ్డి, సిబ్బంది మహేశ్‌కుమార్, రాజిరెడ్డి, జోయారాణి, సత్యనారాయణ, గౌరి, కిష్టయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

చేవెళ్ల రూరల్, అక్టోబర్ 1 : గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ముడిమ్యాల గ్రామంలో ఆదివారం శ్రీ సాయి సేవా సమితి వనస్థలిపురం వారి సహకారంతో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న వృద్ధులకు మందులు అందించి షుగర్, బీపీ పరీక్ష చేశారు. కార్యక్రమంలో డీసీసీ మాజీ అధ్యక్షుడు పడాల వెంకట్ స్వామి, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, సర్పంచ్‌ల సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు రెడ్డిశెట్టి మధుసూదన్ గుప్తా, ఎంపీటీసీ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



మంచాలలో సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మంచాల, అక్టోబర్ 1 : మంచాల జిల్లా పరిషత్ పాఠశాలలో 1993–94 సంవత్సరం చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో అత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**చేవెళ్లటౌన్** : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1995–96 పదవ తరగతి బ్యాచ్ పూర్వవిద్యార్థుల సమ్మేళనం చేవెళ్లలో ఆదివారం నిర్వహించారు. 27 సంవత్సరాల తరువాత కలుసుకున్న చిన్ననాటి స్నేహితులు వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో బాల్ రెడ్డి, మల్లారెడ్డి, సుధాకర్ రెడ్డి, భోజిరెడ్డి, వెంకట్ రెడ్డి, సంగమేశ్వర్, శ్రీనివాస్, రాఖేశ్, శ్రీధర్, ప్రభు, రవి, రాజు, నారాయణ, శంకర్ పాల్గొన్నారు.

**కొత్తూరు** : మున్సిపాలిటీ పరిధిలోని ఫాతిమాపూర్ ఫాతిమా హైస్కూల్ పూర్వ విద్యార్తుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఫాతిమా హైస్కూల్‌లో 2008–2009 సంవత్సరం పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఉపాధ్యాయులను సన్మానించారు. 2008–09 ఏడాది పదో తరగతి చదివిన తీగాపూర్‌కు చెందిన సునిత భర్త కొన్ని రోజుల క్రితం మరణించారు. ఆర్థిక ఇబ్బందులో బాధపడుతున్న ఆమెకు రూ.15 వేల ఆర్థికసాయాన్ని అందించారు.



చేవెళ్లటౌన్: సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు